హేండ్‌బ్యాగ్‌లో
తాళి పడేసి
కన్నెపిల్లలా
ఆమె ఎందుకు
ప్రవర్తిస్తోంది?

# ఎస్.జయంతి కథ

# నీలికళ్ళ సుందరి

స్ట్రాతో మెల్లిమెల్లిగా లిమ్కా సిప్ చేస్తూ అద్దాలకు అవతలివైపు నీలిపరదాలు కట్టినట్టున్న సముద్రాన్ని చూస్తున్నాడు శశాంక్

ఆకాశం సముద్రం కలసినట్టున్న ఆ చోట సగం మునిగిన సూర్యుడు ఎర్రటి సిందూరంలా

ఆ ప్రాంతమంతా ఉజ్వలంగా.

కొంచెం పైకి ఆకాశం అరుణిమంగా.

ఇంకాస్త పైకిచూస్తే అక్కడంతా మబ్బులతోకూడుకుని ఆ దృశ్యం ఓ కళాకారుని కుంచెకు అందనంత మనోహరంగా వుంది. గాయకుని కంఠంలో కొత్తరాగాలు పలికించేంత మధురంగా వుంది. కవి హృదయంలో భాషకందని భావాలు పుట్టించేంత ఆహ్లాదంగా వుంది. కళ్ళప్పగించి అటే చూస్తున్న శశాంక్‌కు అనిపించింది.

సముద్రాల్లో జలకన్యలుంటారట. ఎన్నో రాజుల కథల్లో చదివాడు. సముద్రపు చిప్పలో పుట్టిన ముత్యమే ఎంతో ముచ్చటగా వుంటే ఆ నీలి కెరటాల్లో జలకాలాడే జలకన్యలెంత అందంగా వుంటారో.

ఆనందం స్పందనలై
స్పందనలు భావాలై
భావాలు గీతాలై.

మనసును ఉర్రూతలూగిస్తున్న వేళ సడెన్‌గా శశాంక్ కళ్ళముందు మెరుపు మెరిసింది. ఉలికిపాటుగా చూసాడు.

నీలికళ్ళు— కుచ్చుల్లా వున్న రెప్పలు. ఒత్తయిన నల్లటి కురులు. చెయ్యెత్తు మనిషి, ఆ వంటికి సరిపడ వంపులు. ఆ తెల్లటి



ఛాయను ద్విగుణీకృతం చేసేలా చిన్నబోర్డర్ కల ఎర్రటి చీర. మెడలో ముత్యాల గొలుసు. ఆమె అందమంతా ఆ నీలికళ్ళల్లోనే వుంది.

ఊహల్లోని సుందరి కళ్ళముందు ప్రత్యక్షమవగానే రెప్పలార్పడం మరచిపోయాడు.

అది కలా

''హలో! మీకభ్యంతరం లేకపోతే ఇక్కడ కూర్చోవచ్చా!''

అందమైన నాజూకు అమ్మాయి గొంతు మధురంగానే వుంటుంది. ''వై..వై నాట్ కూర్చోండి'' మాటలు తడబడ్డాయి.

''థాంక్స్'' చెబుతూ కూర్చుంది.

ఆమె ప్రతి కదలికా మనసులో ముద్రించుకునేలా వున్నాయి.

ఏ అజంతా శిల్పమో గ్రీకు సుందరో పర్షియా రాజకుమారో లేక చమక్‌మని మెరిసే ఆకాశమెరుపుల నుండి జారిపడ్డ గంధర్వ కన్య.

వేర్—

ఫ్రం ద థండర్ రేన్

ఫ్రం ద బాటమ్ ఆఫ్ ఎ పోయట్స్ హార్ట్.

ఫ్రం ద డ్రీమ్స్ ఆఫ్ ఎ డ్రీమ్‌గర్ల్.

ఫ్రం వేర్ హావ్ యు కెమ్.

ఒంటరిగా వున్న తనను చూసి జాలిపడి కరుణించి దేవేంద్రుడు రంభను పంపాడా అన్న భావనలో అతను.

అతనిలోని ఆ భావాలు పసిగట్టి ఆమె నవ్వింది,.

''నా పేరు సౌందర్య'' పరిచయ పూర్వంగా అంది.

''స్వీట్‌నేమ్. రూపానికి తగ్గట్టే'' అనుకుంటూ తన పేరు తను చేస్తున్న ఉద్యోగం గురించి చెప్పాడు.

''చల్లని ఈ సాయంత్రాలు ఒంటరిగా గడపడం బోర్. ఫ్రెండ్ కంపెనీ లేకుంటే ఏం తోచదు. అందుకే మీదగ్గరకు వచ్చేసాను''

''నాకూ అంతే. మీరొస్తు చూసారా నన్ను దీర్ఘంగా బయటకు చూస్తూ కూర్చున్నాను. థాంక్యూ మీరొచ్చారు. చాలా ఆనందంగా వుంది'' సిన్సియర్‌గా చెప్పాడు.

''అలాగా'' అన్నట్టు కళ్ళు రెపరెపలాడించిందామె.

ఆ కళ్ళను చూడగానే అక్వేరియంలో కదిలే చేపలు గుర్తొచ్చాయి.

''ఏం తీసుకుంటారు'' అడిగాడు శశాంక్.

''ఐస్‌క్రీమ్''

ఐస్‌క్రీమ్ నీకన్నా తియ్యగా నీ నవ్వంత చల్లగా వుండదు. శశాంక్ ఇంకా ఆశ్చర్యంలోనుండి తేరుకోలేకపోతున్నాడు. అందమైన అమ్మాయేంటి! ఒంటరి ఈ సాయంత్రం వెయ్యిజాపితే అందేంత దూరంలో కూర్చోవటమేంటి? స్వప్నంలా ఈ అనుభూతి కరిగిపోదు కదా!

''తెల్లటి లాల్చి పైజమా ఎడం చేతికి నల్లటి పట్టీ రిస్ట్‌వాచ్. కళ్ళకు రిమ్‌లెస్ కళ్ళజోడు. బాగా తెలుపుకాకుండా గోధుమ వర్ణం కర్లింగ్ హెయిర్. గుబురు మీసాల క్రింద ఎప్పుడూ చిరునవ్వుతో విచ్చుకునే పెదాలు. మగాళ్ళిలా వుంటే నాకెంతో ఇష్టం'' ఐస్‌క్రీమ్ తింటూ మధ్యలో చెప్పింది.

చటుక్కున్న తనవైపు చూసుకున్నాడు. ఆమె వర్ణన తన గురించి అని తెలియగానే గుండె జారిపోయేంత ఆనందం.

''లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటే ఇదేనేమో'' ఆ క్షణంలోనే తన మనసు

పారేసుకున్నాడు.

తన వంపు వాకిళ్ళు తెరిచి

ఊహల పూలబాట పరచి

హృదయంలోకి ఆమెకు స్వాగతం చెప్పాడు.

ఈ అమ్మాయిని పొందలేనిది ఏం జీవితం!

"కాస్సేపు అలా నడుద్దామా"

బయటకొచ్చి సముద్రతీరం వైపు నడవసాగారు.

ఉత్తరాన్నుండి కదిలిపోతున్న ఓ తుంటరి మబ్బు వీళ్ళిద్దరిని చూసి ఆగి పన్నీటిజల్లు కురిపించసాగింది.

ఆకాశం నుండి రాలి ధరణిపైపడే ఆ కొద్ది క్షణాల్లోనే సూర్యకిరణాలు సోకి చినుకులు ముత్యాల్లా మెరుస్తున్నాయి.

ఆ దృశ్యం ఆకాశరాజు ప్రకృతి కాంతపై తలంబ్రాలు పోస్తున్నట్టుంది. ఆమె చూపులో చూపు కలవగానే అతని వళ్ళంతా జల్లుమంటోంది.

నిశ్శబ్దం అందంగా చెదిరిపోవడానికి ఆ ఏకాంతంలో అలల తరంగాలుగా వినసొంపైన రాగం పలికించడానికి కదిలే వీణ తీగలా ఆమె భుజం అతని భుజానికి వరుసుకుపోతుంటే మనసు పలించసాగింది.

అలా అలా సౌందర్యతో పరిచయం అతని వంటరి సాయంత్రాలనే మార్చివేసింది.

* * *

ఆమెతో మీటయ్యాక అతనికనిపించింది.

ఆమెతో ఈ కొన్నిక్షణాలే ఇంత మధురంగా వుంటే ఇక జీవితాంతం ఎలా వుంటుంది?

పొద్దునే లేలేత తమలపాకులాంటి పెదాల ముద్దులతో నిద్రలేస్తే సాయంత్రం అలా ఆమె మెత్తటి వడిలో తలపెట్టుకుని నీలాకాశాన్ని ఆ నీలికళ్ళల్లో చూస్తుంటే

ప్రతిరాత్రి ఆమె బిగి కౌగిలిలో ఆ గుండెల మధ్య తల దాచుకుని అలుపు తీర్చుకుంటే.

ఓహ్ జీవితమెంత మధురంగా వుంటుంది.

తియ్యటి ముద్దులతో గోరుముద్దలు తినిపిస్తుంటే చిన్నపిల్లాడయిపోడా!

అడక్కముందే అన్నీ కానిచ్చి మరుపురాని అనుభవాలిచ్చిన ఆమె తనతో బంధాన్ని శాశ్వతంగా ముడి



## అయితే?

శోభనం రాత్రి మొగుడితో చెప్పింది శోభ.

"ఏమండీ. మీరు అచ్చం నా మూడో భర్తలా వున్నారండీ..."

"ఆహా... అయితే నీకెంతమందేంటీ? మొగుళ్లు"

"ప్రస్తుతం ఇద్దరేలేండి" భుజం తిప్పుకుంటూ చెప్పింది.

—టి.బిందూశ్రీనివాస్ (సిరిసిల్ల)

వేసుకుంటానంటే ఒప్పుకోదా? అసలీ విషయం వినగానే సంతోషం పట్టలేక ఎగిరి గంతేస్తుందేమో!

అదే మాటన్నాడు ఆమెతో.

చెప్పాక తనూహించి రియాక్షన్ కోసం ఆమెవైపే చూస్తున్న అతనికి ఆ ఛాయలేమీ కనిపించలేదు.

భూమి గుండ్రంగా వుంటుందంటే చిన్నప్పుడు మూడో తరగతిలో చదువుకున్న విషయమే మళ్ళీ చదువుతుంటే వినేటంత మామూలుగా వింది.

సిగ్గుతో తల వంచనూలేదు. ఉలిక్కిపడి చూడనూలేదు.

ఆశ్చర్యపోయాడు.

ఆమె గురించి అంతా తెలుసు అనుకున్న అతనికి ఆ క్షణంలో ఆమె అంతర్యం ఎలాంటిదో అర్థమవలేదు.

''ఎందుకీ ఆలోచన వచ్చింది'' ఉప్మా తింటూ జీడిపప్పు తక్కువెందుకేసారు? అన్నట్టు అడిగింది.

''ఎందుకంటే ఎందుకంటే ఏం చెప్పగలడు? ఎలా? చప్పున సమాధానం దొరకలేదు.

''నిన్ను పెళ్ళి చేసుకోవాలని వుంది''

''అదే ఎందుకని అడుగుతున్నా? నన్ను చూసినప్పుడు ఈ ఆలోచన ఎందుకు రాలేదు. నేను ఆడదాన్ని అవునో కాదోనని అనుకున్నావా?''

శశాంక్ సీరియస్ అవబోయి ఆమె మొహంలో అల్లరిచూసి ఆట పట్టిస్తోందని గ్రహించాడు.

''సౌందర్యా నీవు ఇలాగే నాచెంత, శాశ్వతంగా వుండిపోవాలనిపిస్తుంది'' ఆమె చేతిని తనచేతిలోకి తీసుకున్నాడు.

''నువ్వెవరివో తెలుసా? నా పెదవులపై నవ్వువి. నా కళ్ళల్లో భావనవి. నా అంతరంగంలోని ఆలోచనవి'' అన్నట్టున్నాయి అతని చూపులు.

''ఏం పెళ్ళవకుండానే కలసి వుండలేమా? ఇలాగేకూడా వుండొచ్చు''

''అదెలాసాధ్యం పెళ్ళి కాకుండానే''

''ఇద్దరం కలసి వుండాలనుకుంటున్నాం. ఒకరిపై ఒకరికి నమ్మకం వుంది. ప్రేమ వుంది. మనలోని నిజాయితీకన్నా ఆ మూారెడు తాళే ముఖ్యమా!''

ఈ అమ్మాయేంటి? పెళ్ళికాకుండానే కలసి ఉందామంటుంది. పిల్లలు కనడానికి మగాడే కావాలన్నట్లు.

ఏదో అనబోయాడు.

''వెయిట్. వెయిట్ నా గురించి చెప్పలేదు కదూ''

తన వానిటీబాగ్‌లో నుండి తళతళలాడే మంగళసూత్రం బయటకు తీసింది. అతను అవాక్కయిపోయాడు. ఎప్పుడెప్పుడు మూడుముళ్ళు వేసేద్దామా అన్నట్టు వేగిరపడసాగింది మనసు.

కానీ అతని ఆశలన్నీ కూల్చేస్తూ చెప్పింది.

''నాకు పెళ్ళయింది'

''వ్హాట్'' పక్కలో బాంబు పేలినట్టు అదిరిపడ్డాడు.

''నిజమా''

కాదని నవ్వేస్తే ఎంత బాగుండు.

''ఒయ్ బుద్ధూ నమ్మేసావా'' అంటూ ముక్కుపట్టి లాగితే ఆ నిజం అతనికి మింగుడు పడలేదు.

''ఈ లైసెన్స్ బిళ్ళను ఇంట్లోనుండి బయటపడుతూ తీసేస్తాను'' కనీసం ఇది వంటిమీదున్నప్పుడు తప్పు చేయరాదని

''మరి మీ ఆయన''

''పరాంకుశం పేరెప్పుడైనా విన్నావా? ది గ్రేట్ బిజినెస్ మాగ్నెట్. భార్య చనిపోతే ముసలితనంలో పడుచుపిల్ల కావల్సి వచ్చింది. అతనికి అందమైన భార్య కావాలి. నన్ను కన్నవాళ్ళకు డబ్బు కావాలి. ఇద్దరి కోరికల మధ్య నన్నూ నా ఆశల్నీ కలల్నీ సమాధి చేసారు.

నాకు అన్నీ వున్నాయి. ఈ ప్రపంచంలో ఏ ఆడంబరాన్నయినా కొనగలిగే డబ్బు వుంది. కానీ ఏం లాభం. అన్నీ వున్నా నాకేదో లోటు. జీవితంలో ముఖ్యమయినదేదో పొందలేకపోతున్నాననే బాధ. బంగారు పంజరంలో బందీ అయిన రామచిలుకని.

పోనీ రాజీపడి బ్రతుకుదామనుకున్నా కానీ ఆయనకు నా మీద చాలా అనుమానం. నేనెవరితోనైనా పోతానేమోననే భయం. అందుకే నాచుట్టూ కాపలాగా నౌకరులు. అంతా ఆడవాళ్ళే. ఒక్క మగాడు నా దగ్గరకు రాకుండా జాగ్రత్తపడ్డాడు.

ఆయనేం చేసినా నేను సహించాలి. ఇంటికి ఆడవాళ్ళను తెచ్చినా మౌనంగా వుండాలి. పని అంటూ రోజుల తరబడి ఇంటికి రాకున్నా పల్లెత్తి మాట మాట్లాడరాదు.

ముసలివాడికి పడుచుపిల్లని దొరికానని ఏ మగాడి కంటపడని ఒక్క అతని స్వంతమే అయినా తుమ్మెద రెక్కలు సోకని పూబోణినని మురిసిపోతుంటాడు.

ఏ పవిత్రత ఆయనకు కావాలనుకున్నాడో ఆ పవిత్రత నాలోలేదు. ఏది కారాదనుకున్నాడో అదే జరిగిపోతుంది., పాపం రాత్రి అమాయకంగా నా శరీరాన్ని తాకుతుంటే...''

ఆపై మాటలు రాలేదు... పగలబడి నవ్వింది.




## 35 మంది సైకిల్

కోటి విద్యలు కూటికొరకు అంటారు. కానీ కొంతమంది కూటికోసం కాకుండా, సరదా కోసమో, ఏదో గొప్పతనం కోసమో విద్యల్ని ప్రదర్శిస్తుంటారు. ఈ మధ్యకాలంలో రికార్డు సృష్టించే పనులు చేయడం ఎక్కువైపోయింది. ప్రపంచంలో ప్రతిరోజూ ఏదో ఒక మూల ఒక వింత సంఘటన జరుగుతోంది.

ఈ మధ్యనే బెల్జియంలో ఒక సైకిల్ తయారుచేసారు. ఆ సైకిల్ మీద 35 మంది కూర్చోవచ్చు. అంత పొడవైన ఆ సైకిల్ రోడ్డు మీద ఎటంటే అటు తిప్పుకోవచ్చట!

''ఆడది కాలు జారకుండా వుండాలంటే ఆమె మనసు అభిమానం నీతి అంతేకాని ఆంక్షలు, కట్టుబాట్లు, బంధనాలు కాదు. ఆ లంచాలు ఇచ్చి ఏ పనైనా జరుపుకోవచ్చుననే వ్యాపార సూత్రం తెలిసున్న ఆయనకు ఈ లంచాలే ఇచ్చి ఇంట్లోనుండి బయట పడతానని తెలీదు.

ఇదో నేచెబుతున్నా ఆడది పాడయి పోవాలనుకుంటే ఈ ప్రపంచంలో ఏదీ అడ్డుపడదు.

పాడవ్వాలి నేను. ఆయన కొనుక్కుని బంధించి పెట్టిన వస్తువు పాడయినా ఏం తెలియకుండా వాడుకుంటుంటే చాలా సంతోషమేస్తుంది. ఆయన్ని నేను ఏం చేయలేను. అందుకే నా కసి పగా ఇలా తీర్చుకుంటున్నా:''

''సౌందర్యా! ఇలా నిన్ను నువ్వు నాశనం చేసుకునేకన్నా అక్కడుండడం నీకిష్టం లేకపోతే విడాకులిచ్చేయ్. నిన్ను నేను పెళ్ళి చేసుకుంటా!''

''విడాకులివ్వడు. అయినా నా ఊహల్ని కలల్ని నాశనం చేసింది ఆయనే. ఆయన దగ్గరే వుండి కనుగప్పి విచ్చలవిడి జీవితం గడుపుతా. తెలిసిన రోజు గుండెలు బాదుకుని ఏడవాలి.''

''క్షమించు నిన్ను నా స్వలాభంకోసం వాడుకున్నా. ఈ జన్మంతా నిన్ను గుర్తుంచుకుంటా''

వెళ్ళబోతున్న ఆమెను ఆపాడు.

''ఒక్కమాట నేను నీకు ఎన్నో వాడిని?''

సౌందర్య కుడిచేతి రెండేళ్ళను ముడిచి చూపించింది.

''నా తరువాత''

తెలీదన్నట్లు భుజాలెగరేసి వెళ్ళిపోతున్న ఆమెను మూగగా చూస్తుండిపోయాడు.

కనీసం ఆమెను ఆపాలని కూడా తోచలేదు. తేరుకుని చూసేసరికి ఏముంది?

వెన్నెల కరిగిపోయింది.

వసంతం వెళ్ళిపోయింది.

* * *

ఇప్పటికి

సౌందర్య లాంటి అమ్మాయి అతనికి తారసపడలేదు.

ఆమె జ్ఞాపకాలు అతన్ని వీడలేదు.

అందుకే శశాంక్ ఇప్పుడు ఆ రెస్టారెంట్‌లో కూర్చుని సముద్రం వైపు చూస్తూ

ఏ క్షణంలోనైనా

ఎగిసిపడే అలల్లోంచి ముత్యపు చిప్పలా

జడివాన ఉరుముల్లోంచి ఇంద్ర ధనుస్సులా

జారిపడుతుందేమోనని

ఆ నీలికళ్ళ సుందరికోసం

ఎదురు చూస్తుంటాడు.